యువతకు నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 27 అక్టోబరు, 2026 | పేజీలు : 08

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష





ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : మహనీయుల జీవితాల ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు . మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని సోమవా రం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మం దిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ కోయ శ్రీ హర్ష,ఆదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తో కలిసి పాల్గొన్నారు.శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూ లమాల వేసి ,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాకవి వా ల్మీకి హై ందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణా న్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక వి లువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నా రు.మహాకవి వాల్మీకి రచించి న రామాయణం కారణం గానే మన దేశంలో కుటుంబ వ్య వస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణం ముడిబడి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి స oక్షేమ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్,బిసిసంఘాల నాయకులు, పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దర ఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు క లెక్టర్ బి. శ్రీరాములతో కలిసి కలెక్టరేట్ సమావేశం మ oదిరంలో నిర్వహి oచిన ప్రజావాణి కార్యక్రమంలో ప్ర జల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మం డలం తుర్కలమద్దికుంట గ్రామం సర్పంచ్ గోగు రాజ య్య సర్వే నెంబర్ 390 మట్టి తవ్వకాలు రవణాకు సం బంధించి అనుమతులు లీజు పరిమితి అంశాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు సమ ర్పించగా ఎడి మైన్స్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసు కోవాలని కలెక్టర్ సూచించారు . శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన గు ర్రం రామస్వామి సర్వే నెంబర్ 83,83/సి1, 83/సి3 లో తనకు వ్యవసాయ భూమి ఎకరం 35 గుంటలు ఉందని, తనకు పాస్ పు స్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరు తూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ శ్రీరాంపూర్‌కు రా స్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపా రు.చిన్న బొంకూ రు గ్రామానికి చెందిన చింతల చుక్కమ్మ తన పేరు మీద ఉన్న ఇంట్లోని ఖాళీ స్థలాన్ని ఆ క్రమించుకొని దొంగ ప ట్టా చేయించుకోవడానికి చూ స్తున్న గుజ్జుల నారాయణరె డ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ సుల్తానాబాద్ కు. రాస్తూ విచారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూ చించారు. శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామాని కి చెందిన మామిడి రామ్‌కి గృహ జ్యోతి పథకం తన కు టు oబానికి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చే సుకోగా శ్రీరాంపూర్ ఎంపిడిఒకు రాస్తూ పరిశీలించి అ ర్హత ప్రకారం చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కలెక్టరే ట్ ఎఒ బి. ప్రకాష్ సంబంధిత జిల్లా అధికారులుపాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం



జగిత్యాల జిల్లా కలెక్టర్
సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాల: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండ లాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు.ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసు కొని,సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరి శీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కా రంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలి పారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 45 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ,డిఆర్ఓ ప్రసాద్,ఆర్డీవో లు మధు సూదన్,జీవాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు

ఆదర్శంగా వాల్మీకి మహర్షి ఆశయాలు

అదనపు కలెక్టర్ (రెవెన్యూ)
శ్రీనివాసరెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్: వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని.. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగా లని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, పలు సంఘాల నాయ కులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మాన వ జీవితానికి మార్గదర్శకమని, అందులోని నీతి, ధర్మం, సత్య o, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పేర్కొన్నారు. బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

‘సదర్మట్ ఆయకట్టు’ను కలెక్టర్ పరిశీలన



ప్రజా పక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ నియో జకవర్గంలోని సదర్మట్ ఆయకట్టు ద్వారా సా గు అయ్యే ఖానాపూర్ కడెం మండలాల వరి పంటలు చివరి దశలో ఉన్న నేపథ్యంలో రైతు లకు సాగునీరు అందించే విషయమై ఖానాపూ ర్ మండలంలోని సదర్మట్ ఆయకట్టును జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు.సదర్మట్ నీటిని పంట పొలాలకు అందించే క్రమంలో తాగునీటి కోసమే నీటిని వాడాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం కెనాల్ నీటిని నిలిపివేశారు. దీం తో ఆయకట్టు రైతులు పంటలు చివరి దశలో ఉన్నందున పంట పొలాలకు నీటిని అందించా లని జిల్లా కలెక్టర్‌ను కోరారు.రైతుల విజ్ఞప్తి మే రకు కలెక్టర్ సదర్మట్ ఆయకట్టును క్షేత్రస్థాయి లో పరిశీలించారు. నీటి నిల్వలు ఏ విధంగా ఉ న్నాయో ఇరిగేషన్ డిఇని అడిగి తెలుసుకున్నా రు. గోదావరి ఎగువ ప్రాంత మైన పొన్కల్ వద్ద నిర్మించిన సదార్మట్ బ్యారేజీ నుండి దిగువ ఆ యకట్టు ప్రాంతం వరకు గల గోదావరి మ్యాప్ ను ఇరిగేషన్ డిఇతో కలిసి పరిశీలించారు. ప oటలు చివరి దశలో ఉన్నందున నీటిని ఏ వి ధంగా అందించాలో అనే అంశంపై డిఇతో చ ర్చించారు. ఎంత మేర నీటిని విడుదల చేస్తే చి వరి ఆయకట్టు వరకు నీరు అందుతుందో అడి గి తెలుసుకున్నారు. రైతులకు నష్టం జరగకుం డా, చివరి దశలో ఉన్న పంటలను కాపాడేందు కు తగిన చర్యలు తీసుకుంటామని, నీరు విడు దల చేస్తామని నీటిని జాగ్రత్తగా వాడుకోవాల ని, పంట చేతికచ్చే వరకు నీటిని పొదుపుగా వాడుకుంటేనే నీటి విడుదల సరిగా అవుతుంద ని,రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా క లెక్టర్ రైతులకు నీటిని విడుదల చేస్తామని హా మీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో నీ టిపారుదల శాఖ అధికారులు,మండల రెవె న్యూ అధికారులు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను సోమవారం కేశవపట్నం పోలీస్‌లు పట్టుకున్నారు. పోలీస్‌లు తెలిపిన వివరాల మేరకు మానకొండూర్ మండలం ఉట్నూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల మల్లేశం టిప్పర్ ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తుండగా మొలంగూర్ క్రాస్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

వృథాగా పోతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామంలో పైపు లైన్ పగిలి గత కొన్ని నెలలుగా తాగునీరు వృధాగా పోతోంది.పైపు లైన్ పగిలి నీరు వృధాగా పోతుందని అధికారులకు సమాచారం ఇచ్చినా మరమ్మత్తు చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పైప్ లైన్ లీకేజీ కారణంగా కలుషితాలు త్రాగునీటిలో కలిసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీని మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని కరీంపేట గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కరీంపేట గ్రామస్తుడు,మాజీ ఎంపిటిసి గాండ్ల తిరుపతి సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.నూతన పాలకవర్గం వచ్చాక సర్పంచ్ ఎగ్గని శ్రీలత నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు బిల్లులతో నిధలు విడుదల చేసుకుంటున్నారని ఆరోపించారు.ప్రమాణ స్వీకారం,నీటి నిర్వహణ,గేటు వాల్ రిపేర్ల పేరిట చేయని పనులకు బిల్లులు పెట్టారని అలాగే మురికి కాలువ,సిసిడ్రైన్లు నాసిరకంగా నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ భర్త జోక్యం,గ్రామ సభల్లో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రికార్డులు పరిలించి చర్యలు తీసుకోవాలని కోరగా,విచారణకు కలెక్టర్ అదేశించినట్లు తెలుస్తోంది

రాజకీయ గురువు ఆశీర్వాదం తీసుకున్న సర్పంచ్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని గొల్లపల్లి సర్పంచ్ కొండరమేశ్‌గౌడ్ నాఫ్కాబ్ చైర్మెన్ గొండూరి రవీందర్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా వారిని కలుసుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపినిరసన



ప్రజాపక్షం/కరీంనగర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గీతా భవన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశ అత్యున్నత పదవిలో కొనసాగుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, గుజ్జ శ్రీనివాసరావు, కనుమల్ల గణపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహారాజు, దురిశెట్టి సంపత్ ;జిల్లా కార్యదర్శులు, కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



ప్రజాపక్షం/గన్నేరువరం : పోలీస్ వ్యవస్థ పనితీరుపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక విజ్ఞాన్ కాన్వెంట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్టేషన్ నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాల పట్ల విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

ఆయుధాలు, సాంకేతిక పరికరాల ప్రదర్శన

ఈ ఓపెన్ హౌస్‌లో భాగంగా పోలీసులు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, వాకీ టాకీలు, ఫింగర్ ప్రింట్ కిట్స్, బ్రీత్ ఎనలైజర్లు, ఇతర సాంకేతిక పరికరాలను విద్యార్థులకు ప్రదర్శించారు. వాటి పనితీరును అధికారుల సమక్షంలో ప్రత్యక్షంగా చూపించారు. సైబర్ నేరాలు, నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. మహిళల భద్రత, మహిళలు యువతుల రక్షణ కోసం ఉన్న చట్టాలు, డయల్ 100, సేఫ్టీ యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను పోలీసులు ఓపికగా నివృత్తి చేశారు. భయపడకుండా ఏదైనా సమస్య వస్తే పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు ప్రజల మిత్రులు అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కరస్పాండెంట్ భాను చైతన్య, ప్రిన్సిపల్ బూర వెంకటేశ్వర్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటమి అక్కసుతోనే మాపై అసత్య ప్రచారాలు

వెంకటేష్‌పై పరువునష్టం దావా వేస్తాం: కల్లెపల్లి అశోక్, శ్రావణ్,నవీన్ ధ్వజం



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి మండలం రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ తమపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ రాఘవపూర్ గ్రామస్తులు కల్లెపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్‌లు పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన అక్కసుతోనే తమపై బురదజల్లుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,తమకు ఇల్లు కట్టించానని,బైక్ కొనిచ్చానని అబద్దాలు చెప్తున్న వెంకటేష్ తన ఇంటి నిర్మాణంలో ఒక్క పీఎస్ఆర్ ఇటుక ఉన్నట్లు నిరూపించినా ఇంటిని తామే స్వయంగా కూల్చేస్తామని సవాల్ విసిరారు.కిరాణా దుకాణం కోసం భార్య పుస్తెలతాడు తాకట్టు పెట్టి,లోన్ తీసుకుని సొంత కష్టంతో బతుకుతుంటే,డబ్బులు ఇచ్చానంటూ తప్పుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని,చెరువు శిఖం భూముల కబ్జా,ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై నిలదీస్తున్నందుకే తమపై కక్షగట్టి అక్రమ కేసులు,గంజాయి పేరిట అసత్య ఆరోపణలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే పోచమ్మ గుడి వద్ద ప్రమాణానికి రావాలని,లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేసినందుకు గాను న్యాయపరంగా పరువునష్టం దావా వేస్తామని వారు హెచ్చరించారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

సురక్షిత్ బచ్చన్ అభియాన్‌లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సులు

ప్రజాపక్షం / కొత్తపల్లి : బాలలపై లైంగిక నేరాలను అరికట్టి వారి హక్కులను పరిరక్షించడంతోపాటు ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా చేపట్టిన సురక్షిత్ బచ్చన్ అభియాన్‌లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాలు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అనుమతితో అక్టోబర్ 26 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ తెలిపారు. తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ.కిరణ్ కుమార్, సిహెచ్ చంద్ర ప్రకాశ్ రెడ్డి, పి.రంగయ్యలు విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం2012 (ఫోక్స్ చట్టం)పై అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక వేధింపులను గుర్తించడం అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి అలాంటి ఘటనలను తల్లిదండ్రులు, విశ్వసనీయ పెద్దల దృష్టికి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై వివరించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా మౌనంగా ఉండకుండా విశ్వసనీయ పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలని న్యాయవాదులు విద్యార్థులకు సూచించారు. బాలలపై లైంగిక నేరాల నివారణకు సామాజిక చైతన్యం తీసుకురావడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దూస మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇండ్లే దొంగలకు టార్గెట్?

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గ్రామంలో తాళాలు వేసిన ఇండ్లే దోపిడి చెద్దామని టార్గెట్ చేసుకున్నట్లున్నారు.పగుల గొట్టిన తాళాలు కనపడటంతో విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.ఒక్కసారిగా గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు.బయటకు వెళ్ళాలంటే దొంగల భయపడవలసిన పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు.రాత్రివేళల్లో గస్తీ ముమ్మరం చేయాలని గ్రామస్థులు కోరారు.వరుసగా మూడు ఇళ్ళల్లో దొంగలు చొరబడటంతో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.దుండగులను గాలించి చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట పోలీసులు చెప్పారు.

స్వంత ఖర్చులతో కిచెన్ గార్డెన్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : బోయినపల్లి మండలం స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు టిఆర్టిఎఫ్ బోయినపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సతీష్ కుమార్ తన స్వంత ఖర్చులతో కిచన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఈ కిచెన్ గార్డెన్‌ను స్థానిక గ్రామ సర్పంచ్ బొంగోని అశోక్ గౌడ్ చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. పిల్లల ఆరోగ్యం కోసం ఆర్గా నిక్ టమాటలు, బెండకాయలు, వంకాయలు, బీరకాయలు మొదల గు కూరగాయలు, తోటకూర, పచ్చకూర, చుక్కకూర, కొత్తిమీర, బ చ్చలికూర, గోంగూర ఆకుకూరలు పండిస్తున్నారు. సామాజిక సేవా గుణంతో కిచెన్ గార్డెన్ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సతీష్ కుమార్‌ను గ్రామ సర్పంచ్ , విద్యార్థులు తల్లి దండ్రులు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంగల ఉ మారాణి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయాలు జరుపాలని ఎఎంసి మార్కెట్ కమిటి చైర్మెన్ మేడిపల్లి దేవనందం,వైస్ చైర్మెన్ నంది కిషన్ అన్నారు.సోమవారం బొప్పాపురం గ్రామంలో రెండు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ఆరుగాలం పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే అమ్మాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ గీతాంజలిరెడ్డి,మార్కెట్ డైరక్టర్లు,ఎపిఎం,ఐకెపిసిసిలు,వార్లు సభ్యులు,గ్రామరైతులు ఉన్నారు.

రెవెన్యూ మెట్‌పల్లిలో.. పోలీస్‌స్టేషన్ ఇబ్రహీంపట్నంలో!

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్, మేడిపల్లి,సత్తక్కపల్లి,రాజేశ్వర్‌రావుపేట గ్రామాలను ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి తొలగించి,మెట్‌పల్లి పరిధిలోకి తీసుకురావాలని న్యాయవాది,జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జేడి సుమన్ కోరారు.

ప్రజలకు తప్పని ప్రయాణ ఇబ్బందులు : ఈనాలుగు గ్రామాలు రెవెన్యూ పరంగా మెట్‌పల్లి మండలంలో ఉన్నప్పటికీ, పోలీస్‌స్టేషన్ మాత్రం ఇబ్రహీంపట్నంలో ఉండటంతో ఫిర్యాదులు, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజలు దూరప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు.

ఎన్‌పికి వినతిపత్రం : ప్రజల సౌకర్యార్థం,సమన్వయం, శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను జిల్లా ఎస్‌పిదృష్టికి తీసుకెళ్లి, జనహితం సంస్థ తరపున వినతిపత్రం అందజేస్తామని జేడి సుమన్ తెలిపారు.

తూము కాల్వను పునరుద్ధరించి పరిష్కరించాలి

ప్రజాపక్షం /మల్లాపూర్ : మల్లాపూర్ గ్రామంలోని రైనాకుల చెరువు తూము నుండి వచ్చే కాలువను రైతులు తీసివేయడంతో కిందనే ఉన్న దేవి కుంటలోకి నీరు రాకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ తాయని తక్షణమే తూము కాలువను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అన్నారు.ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో ఎంపిడిఒ శ్రీకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు.కాల్వ తీయించడం ద్వారా గ్రామంలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఉపసర్పంచ్ సోమారెడ్డి పాలకవర్గ సభ్యులు అరికుప్పల రాజం,ఏనుగంటి నరేష్, కొంపల్లి రాకేష్,ముత్యాల గంగారాజం,అల్లే లతా చంద్రయ్య,కాశవత్తుల లక్ష్మి,షబ్బీర్, భూక్య శేఖర్,తదితరులు ఉన్నారు.

ట్రినిటీ విద్యార్థికి రాష్ట్రస్థాయి థాంగ్–టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో బంగారు పతకం

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ సాలెహెనగర్‌లోని ట్రినిటీ – ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్. రోహిత్ రెడ్డి 70వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి థాంగ్–టా (మార్షల్ ఆర్ట్స్) పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచాడు. ఈ పోటీలు 2026 ఈనెల17వ తేదీన హైదరాబాద్‌లోని షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో రోహిత్ రెడ్డి తన అసాధారణ ప్రతిభను, మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ ఘన విజయంతో పాటు, జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యాడు. ఈ జాతీయస్థాయి పోటీలు 2026 ఈనెల30వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ వరకు న్యూఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డిని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందిస్తూ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించేందుకు ట్రినిటీ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రోత్సాహం, సహకారం అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నిజమైన విద్య అనేది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని, చదువుతో పాటు క్రీడలు కూడా వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా మాట్లాడుతూ తన ప్రతిభతో పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చినందుకు ప్రశంసించారు. ట్రినిటీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ ఎస్. రోహిత్ రెడ్డి సాధించిన ఈ ఘన విజయాన్ని అభినందిస్తూ, జాతీయస్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలనిమనస్ఫూర్తిగాశుభాకాంక్షలు తెలియజేశారు.

బిజెపి ఎస్‌టి మోర్చా జిల్లా నూతన కార్యవర్గ నియామకం



ప్రజాపక్షం / కొత్తపల్లి : భారతీయ జనతా పార్టీ ఎస్‌టి మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్‌టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ సోమవారం నూతన జిల్లా కార్యవర్గ ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షడిగా బిజిలి సారయ్య, మాలోతు శ్రీనివాస్ నాయక్, లావుద్య తిరుపతి నాయక్, బిజిలి శ్రీనివాస్, ప్రధాన కార్యర్శిగా విస్లావత్ శ్రీనివాస్ నాయక్, మొగిలి శ్రీనివాస్, కార్యదర్శులుగా బానోతు శివ, గుగులోత్ శ్రీకాంత్, లకావత్ శేఖర్, కట్ల సంపత్, మీడియా కన్వీనర్‌గా గుగులోత్ వంశీ, సోషల్ మీడియా కన్వీనర్ గా మాలోత్ దీక్షిత్, ఐటి కన్వీనర్ గా మానుపాటి కుమార్, ఆఫీస్ సెక్రటరీగా భూక్య హరి, మన్‌కీబాత్ కన్వీనర్‌గా బిజిలి కిషన్ కార్యవర్గ సభ్యులుగా లావుద్య భిక్షపతి, ఇస్లావత్ రవి, కెమసారం స్వామి, లావుద్య సోమన్న, కున్సోత్ శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులందరూ జిల్లాలో ఎస్‌టి మోర్చా, బిజెపి బలోపేతానికి కృషి చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను అభివృద్ధిని ప్రధాని నరేంద్ర మోదీదేశ అభ్యున్నతి కోసం చేస్తున్న నిరంతర కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ సూచించారు.

ముత్తారం తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల నూతన తహసీల్దార్‌గా అంజయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి మంథని ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ అంజయ్య మాట్లాడుతూ రైతులకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతులు, ప్రజలు,ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

మహిళను కాపాడిన యువకుడికి ఘన సన్మానం



ప్రజాపక్షం/ముత్తారం : ఆపదలో ఉన్నవారిని కాపాడటానికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసం ప్రదర్శించిన యువకుడు సమాజానికి ఆదర్శప్రాయుడని ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి కొనియాడారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని మానేరు వాగులో గత కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మునిగిపోతున్న సూర్యపల్లి పంచాయతీ కార్యదర్శి శనిగారపు జైపాల్ సతీమణి శృతిని..తన ప్రాణాలకు తెగించి కాపాడిన ఓడేడు గ్రామ యువకుడు ఓగులవేన ఈశ్వర్ గౌడ్ సాహసాన్ని గుర్తిస్తూ సోమవారం ఓడేడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి అతనికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శృతి వాగులో మునిగిపోతున్న సమయంలో ఈశ్వర్ సకాలంలో స్పందించి, ఆమెను నీటిలో నుండి సురక్షితంగా బయటకు తీసి, మంథని ఆసుపత్రికి తరలించి ఒక ప్రాణాన్ని కాపాడటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇదే ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన పంచాయతీ కార్యదర్శి జైపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్,గ్రామ వార్డు సభ్యులు,పంచాయతీ అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొని ఈశ్వర్ సాహసాన్ని అభినందించారు.

కేంద్రం కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోంది

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల కమిషన్,సిఇసిజ్ఞానేశ్ కుమార్ అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని, తెలంగాణలో 73 లక్షల ఓట్లు తొలగించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆరోపించారు.రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా ఎఐసిసి పరిశీలకుడు ఎస్.శరత్, టిపిసిసి పరిశీలకుడు కూన శ్రీశైలం గౌడ్, డిసిసి అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ఓట్ల తొలగింపు అనైతికమని,ఓటు పౌరుడి హక్కుని అన్నారు. కాలేశ్వరంపై మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్‌లోని 13 నియోజకవర్గాలకు ఎన్ని నీళ్లిచ్చారోకెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కట్టిన మూడు బ్యారేజీలు లీకేజీలేనని, మేడిగడ్డ కూలిందని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నీళ్లు నింపవద్దని చెప్పిందని, దాని సూచన మేరకే సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ పనులు చేస్తున్నారని, జూన్ కల్లా మరమ్మతులు పూర్తవుతాయన్నారు. ఎస్సారెస్పీ, కడెం, ఎల్లంపల్లి, ఎల్ఎండి, వరద కాలువ అన్నీ కాంగ్రెస్ కట్టినవే నన్నారు. కన్నెపల్లి నుంచి నీరు వృథాగా పోతుందని కెటిఆర్ తప్పుడు మాటలు మానుకోవాలని,ఆ నీరు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి,సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిది

ఎడమల భోజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/గొల్లపల్లి : సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం , విద్యాభివృద్ధి కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని ప్రముఖ నాయకులు ఎడమల భోజేందర్ రెడ్డి కొనియాడారు.జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సోమవారం సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎడమల భోజేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు, ఆయన ఆశయాలు,ఆలోచనలు,త్యాగాలు నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సమానత్వానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్,మారంపెల్లి రఘుల ఆధ్వర్యంలో జరిగిన ఈ నామస్మరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మండల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్, స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,శంకరావుపేట గ్రామ సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, న్యాయవాది చిర్రా దిలీప్,వి.ఆర్.ఓ చెవులమద్ది మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్, మహమ్మద్ నజీర్ పాషా,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు అవారి చందు, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,వార్డు సభ్యులు చెవులమద్ది లత మల్లేష్, ఎరవేణి రాహుల్, మద్దూరి నవీన్, ఆవుల సాయి, కత్తెర్ల హరీష్, చెవులమద్ది నర్సయ్య,జేరిపోతుల కనకయ్యలతో పాటు మండల నాయకులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికైన కేరళ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలలో స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పాఠశాలకు చెందిన అబ్దుల్ ముజిల్ (10వ తరగతి) అండర్17 కరాటే విభాగంలో 66 కేజీల వెయిట్ కేటగిరీలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా కారుణ్యదీప్ అండర్ 17 పరుగు పందెం 200మీటర్లు విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అబ్దుల్ రెహమాన్ (9వ తరగతి) అండర్14 పరుగు పందెం విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పోటీలలో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అఫీరాఖానమ్ (8వ తరగతి) అండర్ 17 కరాటే కుమిటే విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎ.బా రి,ప్రిన్సిపల్ సెలన్ బారీ, చైర్మన్ ఎం.ఎ.హోది,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి ఎస్‌టి మోర్చా జిల్లా నూతన కార్యవర్గ నియామకం

ప్రజాపక్షం / కొత్తపల్లి : భారతీయ జనతా పార్టీఎస్‌టి మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్‌టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ సోమవారం నూతన జిల్లా కార్యవర్గ ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షడిగా బిజిలి సారయ్య, మాలోతు శ్రీనివాస్ నాయక్, లావుద్య తిరుపతి నాయక్, బిజిలి శ్రీనివాస్, ప్రధాన కార్యర్శిగా విస్లావత్ శ్రీనివాస్ నాయక్, మొగిలి శ్రీనివాస్, కార్యదర్శులుగా బానోతు శివ, గుగులోత్ శ్రీకాంత్, లకావత్ శేఖర్, కట్ల సంపత్, మీడియా కన్వీనర్‌గా గుగులోత్ వంశీ, సోషల్ మీడియా కన్వీనర్ గా మాలోత్ దీక్షిత్, ఐటి కన్వీనర్ గా మానుపాటి కుమార్, ఆఫీస్ సెక్రటకీగా భూక్య హరి, మన్‌కీబాత్ కన్వీనర్‌గా బిజిలి కిషన్ కార్యవర్గ సభ్యులుగా లావుద్య భిక్షపతి, ఇస్లావత్ రవి, కెమసారం స్వామి, సోమన్న, శ్రీనివాస్‌లు నియమితులయ్యారు.

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంతో పాటు ఓడేడు గ్రామంతో పాటు తదితర గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు రవీందర్ రావు,పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి మహర్షిచిత్రపటాలకు పూలమాలలు వేసి, పాలాభిషేకాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఓడేడ్ గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ..''జగత్ కల్యాణం కోసం రామాయణం లాంటి మహా కావ్యాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి ఆశయాలు, ఆయన బోధించిన నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి''అని పిలుపునిచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు,వాల్మీకి సంఘం నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

టిపియుఎస్ పద్మశాలి నాయకులు నివాళులు

ప్రజాపక్షం/ముత్తారం : మంథని పట్టణానికి చెందిన పెండం సోదటి పి యుఎస్ జిల్లా పట్టిసిటీ సెక్రెటరీ సత్యనారాయణ , మెకానిక్ (శ్రీధర్) మాతృమూర్తి పెండం లస్మక్క (78) ఉదయం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం(టిపి యుఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం ,పద్మశాలి సంఘ నాయకుడు పినకాని రాజమల్లు, మాజీ కౌన్సిలర్ వడ్లకొండ రవితో పాటు పలువురు ఉద్యోగ, కుల సంఘాల నాయకుడు మంథనిలోని ఆమె స్వగృహానికి చేరుకున్నారు. లస్మక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాపక్షం/ముత్తారం : 33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో మార్పులు ఉంటాయని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ట్రాన్స్‌కోఎఇ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం రాత్రి 10 గంటల నుండి రేపు మంగళవారం ఉదయం 10:00 గంటల వరకు మాత్రమే 3 ఫేజ్ విద్యుత్ అందుబాటులో ఉంటుంది.ఆ తర్వాత రేపు ఉదయం 10 గంటల నుండి కేవలం సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ట్రాన్స్ కో ఎఇకోరారు.

భక్తిశ్రద్ధలతో 46వ గిరిప్రదక్షిణ

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణలో భాగంగా 46వ గిరిప్రదక్షిణను సురేష్ ఆత్మరామ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆంజనేయస్వామి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ చేస్తూ గిరిప్రదక్షిణ చేపట్టారు.ప్రతి నెల పౌర్ణమికి క్రమం తప్పకుండా గిరిప్రదక్షిణ నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో గిరిప్రదక్షిణ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలో ఊరేగింపు నిర్వహించి వాల్మీకి మహర్షికి అభిషేకం కుంకుమార్చన జరిపించి మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుమూల వెంకటేష్, ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి, వాల్మీకి బోయ కుల సంఘ పెద్ద మనుషులు వెంకటి కార్తీస్వామి,రాజారెడ్డి,నరేష్,గ్రామస్తులు, పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'కు తరలిన మున్సిపల్ కార్మికులు


ఇందిరా పార్క్ మహాధర్నాకు సుల్తానాబాద్ నుంచి భారీగా తరలింపు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సోమవారం నిర్వహించే మహాధర్నాకు సుల్తానాబాద్‌కు చెందిన మున్సిపల్ కార్మికులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. హైదరాబాద్‌కు బయలుదేరిన వాహనాలనుసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.42 వేలుగా నిర్ణయించాలని, పని భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు పాక మహేష్, న్యాతరి రమేష్,ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి సురేష్, లక్ష్మి ,కలవల శీను,కొమ్మగళ్ళ బాబు,సది,రాములు, రామ్మూర్తి,లక్ష్మణ్,అనిల్,కుమార్,సత్యం,మహంకాళిమల్లేష్,గంగవ్వ,సునీత, ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ పేర్కొన్నారు.ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇతిహాస రామాయణ మహా కావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి అని పేర్కొన్నారు.అన్నదమ్ముల బంధాన్ని, ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం, గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు.శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా, మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు.శ్రీ వాల్మీకి రచించిన రామాయణం,చెడు మీద మంచి విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్థివో మధు సుధన్,బిసి వెల్ఫేర్ అధికారి జయ రాజ్,తదితరులు ఉన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 26 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు జి.ఎం కార్యాలయంలో రామగుండం3 ఏరియా ఇన్‌చార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇన్‌చార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించి, సత్య నిష్ఠ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడ పత్రికలు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ''నిజాయితీ తో సమృద్ధి''అనే అంశంపై ఈ అవగాహన వారోత్సవాలను జరుపుకుంటున్నామని, అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు తెలుపుతుందని,ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో అవినీతిని పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం,అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జి.రాజేందర్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ, ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి ఎన్.వంశీధర్, పర్యావరణ అధికారి ప్రశాంత్ జీవన్,సీనియర్ పిఓ పి.రాజేశం,ఇతర అధికారులు,జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



ప్రజాపక్షం/పెద్దపల్లి : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో రైజింగ్ సన్ స్కూల్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ప్రజలకు అందిస్తున్న వివిధ పోలీస్ సేవలు,డయల్112,షీ టీమ్స్,సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్,స్టేషన్ రైటర్, వి.హెచ్.ఎఫ్.సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్ట్ మ్యాప్, ఆయుధాల భద్రపరిచే గది,సిసికెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ తదితర విభాగాల పనితీరును విద్యార్థులకు వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, మోటార్ వాహన చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.వివిధ రకాల బందోబస్తు విధులు, సమాజంలో పోలీసుల పాత్ర, బాధ్యతలు, నేరాల నివారణలో పోలీసుల ప్రాధాన్యత గురించి వివరించారు.నేరస్తులను గుర్తించడంలో ఉపయోగించే ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ,ఆధునిక దర్యాప్తు విధానాలు,ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా నేరం లేదా సమస్య జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అవసరమైతే నేరుగా సమీప పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రజలకు మరింత భరోసా,నమ్మకం కలిగేలా పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి,అక్కడికి వచ్చే బాధితుల సమస్యలను సానుకూలంగా విని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యార్థులకు వివరించారు. అలాగే ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లిన తర్వాత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు లేదా చుట్టుపక్కల ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలియజేయాలని సూచించారు.ప్రజల రక్షణ,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వారికి తెలియజేయాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య ఎంతో ముఖ్యమైనదని, చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పును తీసుకురాగలదని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐరాజశేఖర్, ఎఎస్ఐఎండి గౌస్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితబంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

ప్రజాపక్షం/ముత్తారం : దళితబంధు రెండో విడత లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు సమితి నాయకులు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దళితబంధు సాధన సమితి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్,మంథని డివిజన్ అధ్యక్షులు ఊట్ల శ్రీను మాట్లాడుతూ.. దళితబంధు పథకంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు.లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యే వరకు తమ పోరాటం ఆగేది లేదని, నిరంతరాయంగా ఉద్యమిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు దళితబంధు సాధన సమితి నాయకులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుంతలమయంగా మారిన రహదారులు

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ,గోదూరు,ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి వెళ్లే రహదారులు ప్రమాదకర గుంతలతో అధ్వానంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో సీహెచ్ గణేష్‌ను కలిసి రహదారుల దుస్థితిని వివరించి,తక్షణమే మరమ్మతులు చేపట్టేలా సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. గుంతల కారణంగా గర్భిణీలు కానీ రోగిగ్రస్తులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే నరకం చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ రోడ్లపై అనేక ప్రమాదాలు జరిగాయని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి హౌసింగ్ డిపార్ట్మెంట్ 2, ఆర్ అండ్ బి కి 1, మిషన్ భగీరథ 1,పంచాయతి రాజ్ 1, మొత్తం 5 వినతులు వచ్చినట్లు ఎంపీడీవో గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు,అఖిలపక్ష నాయకులు దయ్య రఘు వీర్,బొబ్బిలి కిషోర్,బద్దం గోపి,దొంతుల తుకారాం,దోమకొండ చిన్న రాజన్న, ఎండీ హుస్నాన్, గుజ్జరి ప్రకాష్,కంతి రమేష్,వొద్దే చిన్న రాజన్న,నేమూరి నరేష్,గుండేటి రాజారెడ్డి,పాల్గొన్నారు.

పురాతన ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం /మల్లాపూర్ : ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయంగా వెలుగొందుతున్న శ్రీ కనకసోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున భక్తులు పెద్ద మొత్తంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకార్చనలు జరిపించారు. ఉదయం నుండే కాలినడకన కొండపైకి చేరుకుని స్వామి దర్శించుకున్న భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ సహకారంతో కొండ కింద గొర్రెపల్లి గ్రామానికి చెందిన దాతలు చీపల్లి గంగారం దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ క్యాతం సురేష్ రెడ్డి,వైస్ చైర్మన్ గంగా నర్సయ్య,మాజీ చైర్మన్ సంఘ రాజన్న,కమిటీ సభ్యులు మండస్వామి ఏఏంసి డైరెక్టర్ నూతి పెళ్లి రాజం,శ్రీనివాస్ రాజారెడ్డి, శ్రీనివాస్,ఆశలు,ఉన్నారు.

శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో అశ్విని శుక్ల పౌర్ణమి యజ్ఞం

ప్రజాపక్షం /కొత్తపల్లి : కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అశ్విని శుక్ల పౌర్ణమి సందర్భంగా యజ్ఞ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యజ్ఞ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎల గందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ భగవంతుని ఆశీస్సులు పొందుతూ లోక కళ్యాణం ,సమాజ శ్రేయస్సు, విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని ప్రార్థించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు ప్రాముఖ్యతను చాటిచెప్పు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సద్గుణాలు, క్రమశిక్షణ, సంస్కారాలను పెంపొందించేందుకు దోహదపడుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్‌దయాల్ రావు, అప్పిడి వకుళదేవి పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు.

తవ్విన రోడ్డును పట్టించుకోని అధికారులు

ఎన్నిసార్లు చెప్పినా కరువైన స్పందన
నిధుల కొరత సాకుతో తీవ్ర ఇబ్బందులు



ప్రజాపక్షం/రెబ్బన : రహదారిని పైపులైన్ల కోసం అడ్డంగా తవ్వేసి మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమురవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకున్న ఈ నిర్లక్ష్యంపై స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా, పత్రికల్లో కథనాలు వెలువడినా యంత్రాంగంలో చలనం లేకపోవడం గ్రామపంచాయతీ పనితీరును ప్రశ్నార్థకంగా మారుస్తోంది.

నిధుల కొరత సాకుతో బాధ్యతల విస్మరణ

రహదారిని పైపులైన్ల కోసం తవ్విన తర్వాత వెంటనే పూడ్చి యథాస్థితికి తీసుకురావాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదు. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యపై పంచాయతీరాజ్ ఎఇ సాయిరాజ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేవనే కారణం చూపుతూ రహదారిని అలాగే వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిధుల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూడటం, ఉన్నతాధికారులకు నివేదించడం చేయాలి తప్ప ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డును తవ్విన రైతుల నుంచే మరమ్మతుల ఖర్చును వసూలు చేసి పనులు పూర్తి చేసే వెసులుబాటు ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు.

పర్యవేక్షణ శూన్యం.. పెరుగుతున్న సమస్యలు

రహదారి సమస్యపై నిరంతరం వార్తలు వస్తున్నా పాలకులు, అధికారులు మొద్దునిద్ర వీడటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపకపోవడం శోచనీయం. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి చొరవ చూపి, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిధుల ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కొమరం భీం ఆశయాలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/జన్నారం : జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం జన్నారంలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల పరిరక్షణ, అటవీ సంపద రక్షణ కోసం కొమరం భీం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. భీం చూపిన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఫసివుల్లా, కమిటీ డైరెక్టర్ సోనేరావు, ఇందన్‌పల్లి మాజీ గ్రామ అధ్యక్షుడు చుంచు నరసయ్య, కలమడుగు మాజీ గ్రామ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, రాము పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లకు 4 దరఖాస్తులు

ప్రజాపక్షం/పెంచికలపేట్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా మంజూరవుతాయని ఎంపిడిఒ గాజుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మరో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ అక్షిత, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు భూమి ఆక్రమణలు తొలగించాలి



ప్రజాపక్షం/మందమర్రి : మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామంలోని లోద్ది కుంట చెరువు భూమి ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను వెంటనే తొలగించాలని బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోద్ది కుంట చెరువు భూమిని ఆక్రమించి అక్రమంగా మామిడి తోట సాగు చేస్తున్నారని ఆరోపించారు. చెరువుల ఆక్రమణ వల్ల భవిష్యత్తులో నీటి వనరులు అడుగంటి, గ్రామ ప్రజల ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సంయుక్తంగా సమగ్ర సర్వే నిర్వహించి చెరువు అసలు విస్తీర్ణాన్ని గుర్తించాలని కోరారు. ఆక్రమణలకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని చెరువును పరిరక్షించడంతో పాటు, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిజాయితీతోనే సంస్థ అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/మందమర్రి : సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని మందమర్రి ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ జిఎల్. ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) ఆదేశాల మేరకు 'నిజాయితీతో సమృద్ధి' నినాదంతో నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సోమవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏటా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సంస్థలో అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం చోటుచేసుకుంటే ఎంతటి ఉన్నత లక్ష్యాలైనా దెబ్బతింటాయని పేర్కొన్నారు. అవినీతి వల్ల ఉద్యోగుల్లో నైతిక విలువలు, విధుల పట్ల నిబద్ధత తగ్గడమే కాకుండా సంస్థ ప్రగతికి ఆటంకం కలుగుతుందని వివరించారు. సింగరేణిలో అవకతవకల నివారణకు విజిలెన్స్ విభాగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. నిజాయితీని జీవితంలో భాగంగా మలుచుకొని, సింగరేణి పురోగతికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సిఎంఒఎఇ జాయింట్ సెక్రటరీ రవి, డిజిఎం పర్సనల్ సిహెచ్. అశోక్, కమ్యూనికేషన్ సెల్ అండ్ సేవ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, సీనియర్ పిఒ సత్యనారాయణ, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీ గీతికతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయితీతోనే సంస్థ అభ్యున్నతి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి సంస్థలో అవినీతికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పారదర్శకత, నిజాయితీతో విధులు నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఎవి రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు 'నిజాయితీతో సమృద్ధి' నినాదంతో నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆయన అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వ్యక్తిగత ఆరోపణలకు తావులేకుండా వ్యవస్థలోని లోపాలను గుర్తించి సరిదిద్దుకోవాలని, నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ పురోగతికి కృషి చేయాలని కోరారు. అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు సంస్థలో పారదర్శకతను పెంపొందించడమే విజిలెన్స్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం నివారణాత్మక, భాగస్వామ్య, శిక్షాపరమైన విజిలెన్స్ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం సింగరేణి చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్ సందేశంతో కూడిన కరపత్రాలను ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, సిఎంఒఎఇ ప్రతినిధి పద్మ, ఎజిఎం ఫైనాన్స్ శ్రీధర్, డిజిఎం ఐఇడి రాజన్న, న్యాయాధికారి మల్లేష్, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, డివైపిఎంలు రాజేష్, కిరణ్, సీనియర్ ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి సందీప్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తాటిపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాపక్షం/కౌటాల : ఆదికావ్యం రామాయణాన్ని లోకానికి అందించిన మహర్షి వాల్మీకి ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి, గ్రామంలో ఎక్కడం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెస్తా కుల పెద్దలు రౌత్ రాందాస్, సాతర్ బాలాజీ, గుడి ఫకీరా, గుడి బాపు, మండ్రే భాస్కర్, మండ్రే మోరేశ్వర్, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మూడు గ్రామాల సరిహద్దుల రీ సర్వే

ప్రజాపక్షం/పెంచికలపేట్ : గ్రామాల సరిహద్దులపై పూర్తి స్పష్టత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఉండేందుకే సరిహద్దుల రీ సర్వే చేపడుతున్నట్లు తహసీల్దార్ రవీందర్ తెలిపారు. సోమవారం మండలంలోని పెంచికలపేట్, ఎల్కపల్లి, ఎల్లూర్ గ్రామాల మధ్య గల సరిహద్దులపై రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాల పరిధిలోని భౌగోళిక హద్దులను గుర్తించే ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. సరిహద్దు సమస్యలు ఉత్పన్నం కాకుండా రెవెన్యూ రికార్డుల ప్రకారం పక్కాగా హద్దులను నిర్ధారిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు, రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు షేక్ ఉస్మాన్, చప్పిడి రవి, భక్తు రాంచందర్, జిపిఒ షేక్ షారూఖ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొమురం భీం స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలి

ప్రజాపక్షం/పెంచికలపేట్ : కొమురం భీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని జిల్లా అధ్యక్షుడు తలాండి మధుకర్ పిలుపునిచ్చారు. భీం 86వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని జిల్లెడ, మోరళీగూడ గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు భీం అని కొనియాడారు. జిఒ 49ని రద్దు చేసి, 65 నుంచి 80 శాతం ఆదివాసీ జనాభా ఉన్న గ్రామాలను ఏజెన్సీ పరిధిలోకి తెచ్చి 29 శాఖల్లో సమాన ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, మంజూరైన రోడ్ల నిర్మాణాలను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం తగదని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోర్తేటి వెంకటేష్, మండల అధ్యక్షుడు తలాండి మధుకర్, గ్రామ అధ్యక్షుడు గురుదాస్ సంజీవ్, ఆదివాసీలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో చూపుల వెలుగులు

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు నిరంతరం ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తున్నామని సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్‌లోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గుర్తించిన 11 మంది శుక్లాల బాధితులను సోమవారం శస్త్రచికిత్సల కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 14 ఏళ్లుగా వేలాది మంది పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు సొంత ఖర్చులతో ఉచిత రవాణా, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చూపు పొందిన వారు తమ గ్రామాల్లోని ఇతర కంటి బాధితులకు సమాచారం అందించి వైద్య సేవలు పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత,పోతురాజు లక్ష్మణ్, ఐక్యాంప్ ఇన్‌చార్జి గోపి, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



ప్రజాపక్షం/నేరడిగొండ: ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినందున ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవడం అందరి బాధ్యత అని ఎంపిడిఓ గంగాసాగర్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రబీలో రైతులు వరి సాగు చేయకుండా బిందు సేద్యంతో కూరగాయాలు, స్వల్ప కాలిక పంటలు వేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలు, రీచార్జ్ బావుల ద్వారా నీటిని సంరక్షించుకోవాలని, గ్రామీణ ప్రజలకు ఎల్ నినో తీవ్రతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ప్రజాపక్షం/ నేరడిగొండ: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ నేరడిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ కలీం, ఎంపిడిఓ గంగాసాగర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. రాత్రింబవళ్లు సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో శోభన్‌రెడ్డి, నవీన్, రాజు యాదవ్, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలోని గణేష్ నగర్‌కు చెందిన సాయి కిరణ్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై కూరగాయల డెలివరీ కోసం వెళ్లిన సాయి కిరణ్, భైంసా మండలంలోని మాంజ్రి సమీపంలో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం మృతదేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆర్థిక సాయం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిః మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జిన్న రాజశేఖర్ వైద్య ఖర్చుల కోసం రైజింగ్ ఫ్రెండ్స్ యూత్ 2013–14 ఎస్ఎస్సి బ్యాచ్ తరపున రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదానికి గురై కన్నుకు మెరుగైన వైద్య చికిత్స కోసం నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యచికిత్సకు డబ్బులకు ఇబ్బందులు పడుతున్నాడని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.

ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమం



ప్రజాపక్షం/బోథ్ : ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక, జల్,జంగిల్ జమీన్ నినాదకర్త కొమురం భీమ్ 86వ వర్ధంతి కార్యక్రమాన్ని రాయిసెంటర్ ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలోని కొమురం భీమ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాయిసెంటర్ ప్రతినిధులు, ఆదివాసీ పెద్దలు స్థానిక ప్రజలు కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోడేఘాట్ పో రాటంలో నిజాం నవాబు సైన్యంతో వీరోచితంగా పోరాడి అమరుడైన భీమ్ త్యాగాల గురించి తెలిపారు. అనంతరం న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కుల కోసం,నిజాం పాలకుల తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన కొమురం భీమ్ పోరాట పటిమ నేటికీ మనకు ఆదర్శం అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మన హక్కులకను కాపాడుకుంటు రాయిసెంటర్ వ్యవస్థ ద్వారా ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే, భీమ్ ఆశయ సాధన కోసం, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయిసెంటర్ సర్మేడి ఆడేం భీమ్ రావు,రాజగోండ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షలు తొడసం భూమన్న ఉపాధ్యాయులు లాలురామ్, పడిగేలా లక్మాన్ రిటైర్డ్ ఉద్యోగులు పెందుర్ సోనేరావు, మండడి సంబు, కరత్వాడ,సర్పంచ్ విశ్వేశ్వర్ రావు, పిప్పల్దారి సర్పంచ్ మెస్రం అనసూయ కృష్ణ, గిరిజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉనికి కోసమే బిఆర్ఎస్ సభ

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



ప్రజాపక్షం/బోథ్ : ఆదిలాబాద్ జిల్లాలో అవకాశవాద రాజకీయాలకు స్థానం లేదని, మళ్లీ వచ్చేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల స్థానిక సంస్థల ఎన్నికల్లో, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్నిస్థానాలను కైవసం చేసుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు బలపరుస్తున్నారని వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల గురించి, ఆదిలాబాద్ జిల్లా గురించి కనీస అవగాహన లేని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రైతులను మరొకసారి మోసం చేయడానికి రైతు గర్జన పేరుతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రకృతి తెచ్చిన కరువుకు కాంగ్రెస్ కారణమనడం హాస్యాస్పదం అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొద్దు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న,కుచులాపూర్ గ్రామ సర్పంచ్ మైలి నారాయణ,ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, బోథ్ మండల ప్రధాన కార్యదర్శి చౌహన్ దేవిదాస్, మందబోగుడ గ్రామ అధ్యక్షుడు అనిల్ కుమార్,పట్నాపూర్ గ్రామ అధ్యక్షుడు మడావి జలపతి, సీనియర్ వార్డు సభ్యులు లక్ష్మి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలపై అక్షర స్ఫూర్తి

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు, యువతలో పోలీసుల సేవలు, త్యాగాలపై అవగాహన కల్పించడంతోపాటు వారిలో సృజనాత్మక రచనా ప్రతిభను ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పోలీసుల త్యాగాలు, ప్రజా భద్రతలో పోలీసుల పాత్ర, సైబర్ నేరాల నివారణలో పోలీసులతో పాటు పౌరుల భాగస్వామ్యం, మాదక ద్రవ్యాల నిర్మూలన, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో విద్యార్థులకు పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. విద్యార్థులు తమ ఆలోచనలు, అభిప్రాయాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరుస్తూ పోటీల్లో చురుకుగా పాల్గొన్నారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. దేశ భద్రత కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడంతోపాటు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, దేశభక్తి, చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు ఎందరికో స్ఫూర్తి

డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం /ఖానాపూర్ : పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా, సోమవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు 9వ,10వ తరగతికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరులు దేశ భద్రత కోసం చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు.నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు వ్యాసాలను రివార్డుల కోసం ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్ఐ రాహుల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్,పోలీసు సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీరు అందించలేక సెలవులా?

ఎఐపిఎస్‌యు జిల్లా కార్యదర్శి పరమేష్



ప్రజాపక్షం /భైంసా : బాసర ట్రిపుల్ ఐటీలో తాగునీటి సమస్యను పరిష్కరించలేక నవంబర్ 17 వరకు తరగతులకు సెలవులు ప్రకటించడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని ఎఐపిఎస్‌యు జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ మండిపడ్డారు. మోటార్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయించి, ప్రత్యామ్నాయంగా నీటిని సరఫరా చేయాల్సిన అధికారులు విద్యార్థులను ఆన్‌లైన్ తరగతులకే పరిమితం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.ట్రిపుల్ ఐటీకి తక్షణమే తాగునీరు అందించి, సెలవులు రద్దు చేసి భౌతిక తరగతులను పునఃప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.సమస్య పరిష్కరించకపోతే ఎఐపిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గడపాలి పరమేష్ హెచ్చరించారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

కలెక్టర్‌కు ఆప్ నాయకుడు సయ్యద్ హైదర్ వినతి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని చారిత్రక ధర్మసాగర్ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో భాగంగా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ రాథోడ్ రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ధర్మసాగర్ చెరువు పరిధిలోని సర్వే నంబర్లు 2031, 2032లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణాల వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గడంతోపాటు, వర్షాకాలంలో వరద ముప్పు పెరిగి సమీప నివాస ప్రాంతాల ప్రజల ప్రాణ, ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిర్మాణ పనులను నిలిపివేయాలని, ఆక్రమణలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒక్కటైన ప్రేమజంట



ప్రజాపక్షం/పెంబి : ప్రేమించిన వ్యక్తినే వివాహం చేసుకోవాలన్న యువతి పట్టుదల ఫలించింది. పెద్దల సమక్షంలో ప్రేమజంట ఒక్కటైంది. నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రానికి చెందిన అరుణ్, నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన అధితి గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.అయితే అదితి తల్లిదండ్రులు వీరి వివాహానికి అంగీకరించకపోవడంతో ఆమె ఇంటి నుంచి బయటకు వచ్చి పెంబి చేరుకుంది.అనంతరం పెంబి మండల కేంద్రంలోని శ్రీ హరిహర ఆలయంలో అరుణ్ తల్లిదండ్రుల సమక్షంలో అధితి వివాహం చేసుకుంది.దీంతో ఇరువురు దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టారు. ఈ కార్యక్రమంలో పెంబి సర్పంచ్ మల్లపల్లి స్వామి, నాయకులు జోగు రమేష్, గుగ్గిళ్ల భూమేష్, రాజేందర్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వాత్మా రామ వార్షికోత్సవాలు

ప్రజాపక్షం/సారంగాపూర్ : గత మంగళవారం ప్రారంభమైన శ్రీ స్వాత్మా రామ, యోగేశ్వర్‌ల వార్షికోత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ముగిశాయి.మండల కేంద్రంలోని శ్రీ స్వాత్మా రామ ఆలయంలో ప్రతి సంవత్సరం దసరా రోజు నుండి పౌర్ణమి వరకు నిర్వహించే ఈ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం వకులాభరణం కేశవనాథ్, ఆదినాథ్ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని బత్తీస్‌ఘడ్ కోటపై జెండాను ఆవిష్కరించిన అనంతరం ఉత్సవాలు ప్రారంభంకాగా ప్రతి రోజు భక్తి గేయాలతో భజన కార్యక్రమం నిర్వహించి మహా పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి క్షీర చంద్రగ్రహణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వకులాభరణం గిరి రాజ్,వేద వ్యాస్ భక్తులు పరిసర గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ ఇన్‌చార్జి ఎస్‌ఐగా యాసిర్ అర్ఫాత్



ప్రజాపక్షం/బాల్కొండఃు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి ఎస్‌ఐగా యాసిర్ అర్ఫాత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన శైలేందర్ స్థానంలో ఇన్‌చార్జిని నియమించినట్లు తెలిసింది. గతంలో నూ యాసిర్ అర్ఫాత్ కొన్ని నెలల పాటు బాల్కొండలో పని చేశారు. ప్రస్తుతం ఆయనకు బాధ్యతలు అప్పగించినట్లు సిపి సాయిచైతన్య తెలిపారు.

తక్కువ నీటితో పండే పంటల సాగుకు ప్రాధాన్యత



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిఃు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో మండల వ్యవసాయాధికారిని రమ్యశ్రీ ఆధ్వర్యంలో ఎఇఒ సౌజన్య రైతులకు అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భజలాలు తగ్గే అవకాశమున్నందున రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే పెసర, మినుములు, జొన్నలు, సజ్జలు, నువ్వులు, శనగ, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్, రైతులు పాల్గొన్నారు.

రవి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు చొరవ



ప్రజాపక్షం/పెంబి : నిర్మల్ జిల్లా పెంబి మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పాముల రవి దుబాయ్‌లో మృతి చెందడంతో, ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు బిజెఎల్‌పి నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చొరవ తీసుకున్నారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.దుబాయ్‌లోని టాప్లీహ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ఎల్‌ఎల్‌సిలో క్లీనర్‌గా పనిచేస్తున్న పాముల రవి మృతి చెందినట్లు వారం రోజుల క్రితం ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.ఈ వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. రవి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించేందుకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రవి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

భైంసా పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



ప్రజా పక్షం/భైంసా ఃు భైంసా పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి, పోలీస్ స్టేషన్ పనితీరు,పోలీసుల విధులు,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రతో పాటు పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు మరియు ఇతర పరికరాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌పి సాయికిరణ్ హాజరై విద్యార్థులతో మాట్లాడారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను విద్యార్థులకు వివరించారు. అలాగే పోలీసుల విధులు, బాధ్యతలు,ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం చేసే సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ద్వారా విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు పై అవగాహన కలగడంతో పాటు, పోలీసుల విధులు బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించిం ది.

అమరవీరురాలు కానిస్టేబుల్ గాజుల సౌమ్యకు ఘన నివాళి

కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ స్మారక జ్ఞాపిక అందజేత



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ ఃు అమరురాలైన సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ, ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.జి. నందగోపాల్ అన్నారు. సోమవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.జి. నందగోపాల్ అధ్యక్షతన డిపిఇఒ కార్యాలయంలో కానిస్టేబుల్ గాజుల సౌమ్యకు ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ పురస్కారాన్ని సౌమ్య తల్లిదండ్రులకు శాఖా పరంగా అందజేశారు. ఈ సందర్భంగా డిపిఇఒ నందగోపాల్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో సౌమ్య కనబరిచిన తెగువ, త్యాగం శాఖలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో ఎఎఒ వి. నర్సయ్య, ట్రైనీ ఎఇఎస్ గాయత్రి, ఎస్‌హెచ్‌ఒలు సరిత, భాస్కర్ రావు, చంద్ర మోహన్, ఎస్‌ఐ సంజీవ్ కుమార్, హెచ్‌సిు అండ్ ఈసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ. రవికుమార్, జోనల్ అధ్యక్షుడు పవార్ కైలాష్, జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్, టిఎన్‌జిఒస్ ఎక్సైజ్ పోరం వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల కథల పోటీలో

బాచన్‌పల్లి విద్యార్థినికి గుర్తింపు



ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ ఃు ప్రపంచ స్థాయి 4వ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన బాలల కథల పోటీలో బాచన్‌పల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని గీతా లహరి గుర్తింపు పొందటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్య క్తం చేశారు. ఈ పోటీలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 600కు పైగా కథలు వచ్చాయి. ఈ పోటీలో జిల్లా నుంచి ఒ క్క గీతా లహరి మాత్రమే ఎంపిక కావటం విశేషమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థినిలోని సృజనాత్మకతను గుర్తించి కథల రచనపై ఆసక్తిని పెంపొందిస్తూ ప్రోత్సహించిన వసంత మేడం, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాహిత్యం, రచనా రంగాల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని ఇలాంటి పోటీలు వారిలో సృజనాత్మకత ఆలోచనలను అభివృద్ధి చేస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గీతా లహరి సాధించిన గుర్తింపు పాఠశాలకు గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజావాణికి డప్పుల దండోరాతో వచ్చి ఫిర్యాదు



ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ఃు ప్రజావాణికి డప్పుల దండోరాతో వచ్చి ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన జంగం మోహన్‌కు మద్దతుగా దళిత ఐక్య సంఘటన భీమ్‌గల్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో నోడల్ అధికారికి జంగం మోహన్ అక్టోబర్ 5న ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. సెప్టెంబర్ 24న పిఎస్ భీమ్‌గల్‌లో ఇచ్చిన ఫిర్యాదుకు కూడా ఎలాంటి స్పందన లేకపోవటంతో సోమవారం ప్రజావాణికి డప్పుల దండోరాతో వచ్చి ఫిర్యాదు చేయటం గమనార్హం. దౌర్జన్యంగా మా స్థలాన్ని కబ్జా చేస్తున్నాడని ఈ విషయమై పిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఎలాంటి స్పందన లేదని గ్రామపంచాయతీ మండల కార్యాలయాల్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలపై అడగగా మా వద్ద లేవు పోయినని చెబుతున్నారన్నారు. దళిత ఐక్య సంఘటన భీమ్‌గల్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులను మేల్కోలిపేలా డప్పుల దండోరాతో ప్రజావాణికి రావటం జరిగిందన్నారు. కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన అధ్యక్షులు కండె కాంతయ్య, పత్రి రాజేందర్, నవీన్, అవినాష్, రవీందర్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సిపి ఆదేశం

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ ఃు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య 39 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విన్న కమిషనర్, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్యను చట్ట ప్రకారం పరిష్కరించేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందని తెలిపారు.

కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



ప్రజాపక్షం/నిజామాబాద్ ఃు ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలను కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథిగా విచ్చేసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, సాయికుమార్, నరేష్, ఆంజనేయులు, రాజేశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

బిసి-ఎ జాబితాలో ముదిరాజ్‌ల చేరికపై తహసీల్దార్‌కు వినతి



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిఃు ముదిరాజ్‌లను బిసి—ఎ జాబితాలో చేర్చే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మండల గంగపుత్ర సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. బిసి—ఎలోని 57 కులాలు చేతివృత్తుల మీదనే ఆధారపడి జీవిస్తున్నాయని, కొత్త కులాల చేరికతో తమ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. లేకపోతే అందరూ కలిసి జెఎసి ఆధ్వర్యంలో ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర మండల అధ్యక్షులు ఎర్ర ఆశన్న, గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆల్గోట్ రమేష్, సభ్యులు సుంకట నారాయణ, మోతె రవి పాల్గొన్నారు.

భారీ కొండ చిలువ హతం



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిఃు మండల కేంద్రంలో ఎంఇఒ కార్యాలయ సమీపంలో జనవాసాల మధ్యకు వచ్చిన కొండచిలువను స్థానికులు ఆదివారం రాత్రి కర్రలతో హతమార్చారు. కొండ చిలువ సుమారు 6 అడుగుల పొడవు, 10 కిలోల బరువు ఉందని యువకులు తెలిపారు. గృహ పరిసర ప్రాంతాల్లో నిత్యం పిల్లలు ఆడుకుంటూ ఉంటారని స్థానికులు తెలిపారు. ప్రమాదకరమైన పాములు తిరుగుతూ భయానక వాతావరణం నెలకొంటున్నట్లు తెలిపారు.

అయ్యప్ప మహా పాదయాత్రకు శ్రీకారం



ప్రజాపక్షం/-భైంసా ఃు బాసర లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ బాసర నుంచి శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఇందూర్ (నిర్మల్,నిజామాబాద్) ఆధ్వర్యంలో సునీల్ దత్ గురుస్వామి నేతృత్వంలో పాదయాత్ర ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర నాలుగోసారి విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి సహకారం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.బ్రహ్మంగారి ఆలయాన్ని సందర్శించిన ఆయనకు ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి సాంబయ్య ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే,కాగా సోమవారం ముత్తారం మండల సర్పంచుల ఫోరం తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు తండ్రి ఇటీవల మరణించడంతో, ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వైనాల రాజు కుటుంబ సభ్యులను కలిసి తమ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ, సర్పంచ్‌ల ఫోరం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని వారు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో హరిపురం సర్పంచ్ సమత, తిరుమల కుమార్, రాజయ్య, అన్నపూర్ణ ఉపేందర్, నాయకులు రాజబాబు, భాస్కర్, బియ్యాని రాజేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

ప్రజాపక్షం / మందమర్రిः ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఎంపిడిఒ రాజేశ్వర్ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల్లో గాయపడిన కూలీకి పరిహారపు చెక్కును అందజేశారు. అనంతరం పంచాయతీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో నీరు, విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం అందుగులపేటకు చెందిన ఉపాధి హామీ కూలీ జాడీ లక్ష్మి గతంలో పనులు చేస్తూ గాయపడగా, నిబంధనల ప్రకారం మంజూరైన రూ. 63,811 పరిహారం చెక్కును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమ, ఎపిఒ ఎస్తర్ డేవిడ్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సిరిసిల్లలో ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కెటిఆర్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ః శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించారు. సిరిసిల్ల పుర వీధులు వెంకటేశ్వర నామస్మరణతో మార్మోగాయి. స్వామివారిని, శ్రీదేవి, భూదేవిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. తమ కోరిన కోర్కెలు తీర్చమని మొక్కులు మొక్కుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదోరోజు ఉదయం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సిరిసిల్లలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన రథోత్సవానికి సోమవారం సాయంత్రం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసన సభ్యులు కెటిఆర్‌లు వేరువేరుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సిరిసిల్ల ప్రజలకు రథోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నాగుల సత్యనారాయణ గౌడ్, జిందం కళ చక్రపాణి, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, చొప్పదండి ప్రకాశ్, బాలరాజు, గడ్డం నర్సయ్య, బొప్ప దేవయ్య, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

వేములవాడ డిఎస్‌పి శ్రీనివాసులు

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, సమాజ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పిస్తూ నిరంతరం సేవలందిస్తున్న పోలీసుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వేములవాడ డిఎస్‌పి ఎ. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అక్టోబర్ 21న జరిగే పోలీసు సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నేడు చేపడుతున్న మెగా రక్తదాన శిబిరాన్ని ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా సమాజంలో చైతన్యం నింపేందుకు 5కె రన్, మెగా రక్తదాన శిబిరం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు వంటి పలు కార్యక్రమాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వీటితో పాటు విద్యార్థులలో పోలీసు వ్యవస్థపై ఉన్న అపోహలను తొలగించి, వారిలో ప్రాథమిక అవగాహన పెంచే లక్ష్యంతో పాఠశాల పిల్లలను ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లకు రప్పించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరవీరుల సంస్మరణార్థం మంగళవారం రోజున వేములవాడలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో ఉదయం నుంచే ప్రత్యేక మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, పరిసర మండలాల నుంచి యువకులు, వ్యాపారవేత్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల పౌరులందరూ పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయాలని, ఈ మెగా శిబిరాన్ని ఘన విజయం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

పింఛన్ల చేయూత ఏదీ?..దసరా వెళ్లినా రాని ప్రకటన

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆగ్రహం

ప్రజాపక్షం/ముత్తారం : కొత్త పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముత్తారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మాటలకే పరిమితమైందని విమర్శించారు. రూ. 4,000 పింఛన్ ఇస్తామని ఎన్నికల వేళ ఆర్భాటంగా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఉన్న పింఛన్ల పంపిణీలోనే కోతలు పెడుతూ, కొత్త వాటి ఊసే ఎత్తకపోవడం దుర్మార్గమన్నారు. కొత్త మార్గదర్శకాల పేరుతో కాలయాపన చేస్తూ లబ్ధిదారుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో లబ్ధిదారుల తరపున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్‌డ్ బాండ్ అందజేత

16 మందికి కలెక్టర్ చేతులమీదుగా అందజేత

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ః ఎస్‌సి సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్‌డ్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం అందజేశారు. జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 16 మంది కులాంతర వివాహం చేసుకోగా ప్రభుత్వ ప్రోత్సాహకం కోసం ఎస్‌సి సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎఎస్‌సి సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరైన రూ.2,50,000 విలువైన ఫిక్స్‌డ్ బాండ్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ జిల్లా ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 163 అర్జీలు రాగా సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 ధరఖాస్తులు రాగా సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్‌డిఒ



కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 5 దరఖాస్తులు రాగా సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఒ కార్యాలయాలు, అన్ని ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని తెలిపారు. ఐడిఒసి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ పాల్గొన్నారు.

నీటిని పొదుపు చేద్దాం.. కరువును తరిమికొడదాం

సర్పంచ్ బొట్ల జయప్రసాద్ పిలుపు

ప్రజాపక్షం/మల్యాల : ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సరఫరా చేసే తాగునీటిని వృథా చేయకుండా,అవసరమైన మేరకే వినియోగించాలని కోరారు.నల్లా పైపులకు గేట్ వాల్వులు బిగించుకుని నీటి వృథాను అరికట్టాలని సూచించారు.నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,ముందస్తు జాగ్రత్తలతో కరువు పరిస్థితులను ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బిసి నాయకులు



ప్రజాపక్షం/లోకేశ్వరం ः బహుజన యోధుడు పండుగ సాయన్న జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి–డి లో ఉన్న ముదిరాజ్ కులస్థులను బిసి–ఎ లో చేర్చే విషయాన్ని ప్రస్తావించడం జరిగినది.ఈ విషయాన్ని బిసి–ఎ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో ఎఒ ప్రవీణ్‌కు వినతి సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా బిసి–ఎ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆదిలాబాద్ పార్లమెంట్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి, బిసి–ఎ కులాల హక్కుల పరిరక్షణ సమితి నిర్మల్ జిల్లా కన్వీనర్ తోకల సరస్వతి, భైంసా డివిజన్ కన్వీనర్, హన్మాన్వారి ప్రమీల,జిల్లా. నాయకులు తోకల. పోశెట్టి, పడిగేల.దేవేందర్, యు. శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో నూతన కమిటీ వివరాలను వెల్లడించారు.గౌరవ అధ్యక్షులుగా మంథని సతీష్(నాని)అధ్యక్షులుగా మంథని రఘు, ఉపాధ్యక్షులుగా మంథని రమేష్ (పులేందర్)ప్రధాన కార్యదర్శిగా భానేష్, కార్యదర్శి తాండ్ర సన్నీ, కోశాధికారిగా శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గా దాసారపు శశికాంత్,కార్యవర్గ సభ్యులుగా మంథని కుమార్, దాసారపు ప్రశాంత్, సంతోష్, ఓనాపాకల సాయికృష్ణ, తాండ్ర సునీల్ (బన్ని)కమిటీ సలహాదారులుగా ఏట సంపత్, తాండ్ర మధుకర్, బూడిద శేఖర్,మంథని కుమార్ (చిన్న),మంథని సంతోష్ (సిద్ధూ)ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు,యువత ఐక్యతకు,సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం : కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి సాంబయ్య ఇటీవలే అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య సోమవారం పరామర్శించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శీను బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల బాలాజీ, కమాన్‌పూర్ ఎఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషాతో పాటు తదితరులు వైనాల రాజు నివాసానికి వెళ్లారు.రాజుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.సాంబయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.